క్లుప్తంగా

55 మందికి నేత్ర శస్త్రచికిత్సలకు ఎంపిక



కంటి పరీక్షలను నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కె.కోటపాడు: కంటి సంబంధిత సమస్యలకు మెరుగైన వైద్యం సకాలంలో పొందాలని సర్పంచ్ వంటాకు అప్పాజీ తెలిపారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆనందపురంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్‌కు చెందిన ఆప్తాల మిస్టు జాక్సన్ 109 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 55 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. శస్త్రచికిత్సలను నిర్వహించేందుకు ప్రత్యేక వాహనంలో విశాఖ తరలించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సింగంపల్లి అర్జున, సెక్రటరీ అచ్చిబాబు, కర్రి గోవింద తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదానం చేస్తున్న అభిమానులు

చోడవరం: పట్టణంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. కన్నడ సినీ నటుడు దివంగత పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు బ్లడ్ డోనర్స్ అసోసియేషన్, విశాఖ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. 60 మంది యువతీయువకులు రక్తదానం చేశారు. పునీత్‌రాజ్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారంతా కొనియాడారు. కార్యక్రమంలో లలితాదేవి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వై. వెంకటలక్ష్మి, సింగంపల్లి రవికుమార్, సంఘ అధ్యక్షుడు గొలుకొండ గణేష్, సాంబరి శ్రీను, బీల సతీష్, తప్పెట్ల సాయి, ఈశ్వర్, అనిల్, నాయుడు, రాజు పాల్గొన్నారు.

విగ్రహాలకు ముసుగులు



కుసుర్లపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి ముసుగు వేయించిన వీఆర్వో శ్రీనివాసరావు

రోలుగుంట: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో తహసీల్దార్ రవిచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కూడలిలో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయించారు. దీనిలో భాగంగా కుసర్లపూడిలో ఎన్టీఆర్, వైఎస్సార్ విగ్రహాలకు వీఆర్వో బి.శ్రీనివాసరావు, రోలుగుంటలో వీఆర్వో నానాజి ముసుగులు వేయించారు.

300 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మాడుగుల రూరల్: జిల్లా రూరల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎం. కోడూరు రూపా క్లినిక్‌లో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరంలో 300 మందికి సుగర్, బీపీతోపాటు పలు రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మానస మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు కె. దివాకర్‌రావు, మానస, మహీధర్, వేగి హరిప్రియ వైద్య సేవలందించారు. ఘాట్‌రోడ్డు జంక్షన్ డి.ఎస్.ఎన్. ల్యాబ్ కిరణ్ టెస్టులు చేశారు. సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, పీసీసీ కార్యదర్శి పడాల కొండలరావు, ఆర్ఎంపీ జిల్లా అధ్యక్షుడు ఆడారి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు ఎన్. రాజు పాల్గొన్నారు.

చురుగ్గా మట్టి రోడ్డు పనులు



గొలుగొండ: పాకలపాడు శ్మశాన వాటిక నుంచి రిట్టవానిపాలెం వరకు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ మట్టి రోడ్డు పనుల కోసం ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. రెండు రోజుల క్రితం ప్రారంభమైన రోడ్డు పనులను మరో నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



మాట్లాడుతున్న ఎంఈవో సత్యనారాయణ, ప్రసాద్



పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసిన వడ్డాది పరీక్ష కేంద్రం

కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

మాడుగుల రూరల్: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మాడుగుల మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో 682 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. తాటిపర్తి గిరిజన సంక్షేమ బాలికలు ఆశ్రమోన్నత పాఠశాల కేంద్రంలో 130 మంది, ఒమ్మలి జెడ్పీ హైస్కూలు కేంద్రంలో 162 మంది, కె.జె.పురం జెడ్పీ హైస్కూలు కేంద్రంలో 176 మంది, మాడుగుల ఆర్సీఎం బాలికల హైస్కూలు, జెడ్పీ బాలికలు హైస్కూలు కేంద్రంలో 214 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తారు. ఆయా కేంద్రాల వద్ద తాగునీటి, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయాలు, ప్రత్యేక వైద్య సేవలతోపాటు 144 సెక్షన్ అమలులో ఉంటుదని ఎంఈవోలు పాండురంగారావు, దేముడమ్మ ఆదివారం తెలిపారు. ఇప్పటికే అన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

పది పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

కె.కోటపాడు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవోలు- 1, 2 సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆదివారం వారు హెచ్‌ఎంలు, పరీక్షల నిర్వహణ సిబ్బందితో సమావేశమయ్యారు. మండలంలో కె.కోటపాడు, ఎ.కోడూరు హైస్కూళ్లతో పాటు అయ్యన్న విద్యా సంస్థల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మూడు పరీక్ష కేంద్రాల్లో 572 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఈ నెల 30వ తేదీతో ముగియనున్నట్లు చెప్పారు.

గొలుగొండ: మండలంలో పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశానని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. చీడిగుమ్మల, గొలుగొండ గురుకుల కళాశాల, కృష్ణదేవిపేట జెడ్పీ హైస్కూలు కేంద్రం 602 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే చేరుకోవాలని సూచించారు.

బుచ్చెయ్యపేట: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 654 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వడ్డాది జెడ్పీ హైస్కూలు కేంద్రానికి 210, సీతయ్యపేటలో 108, దిబ్బిడిలో 95, గున్నెంపూడిలో 19, పెదమదీనలో 21, రాజాంలో 67, తురకలపూడిలో 42, విజయరామరాజుపేటలో 53, కేజీబీవీ పరీక్ష కేంద్రానికి 39 మంది చొప్పున విద్యార్థులను కేటాయించారు. విజయరామరాజుపేట, వడ్డాది, కేజీబీవీ విద్యార్థులు వడ్డాది కోవెల అప్పనదొర జెడ్పీ హైస్కూల్‌లో, పెదమదీన, రాజాం, దిబ్బిడి, గున్నెంపూడి పాఠశాలల విద్యార్థులు దిబ్బిడి హైస్కూల్‌లో, సీతయ్యపేట, తురకలపూడి హైస్కూల్ విద్యార్థులు అనకాపల్లి మండలం కూండ్రం హైస్కూల్‌లో పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు 144 సెక్షన్ అమలులో ఉండగా, జిల్లా అధికారులు తాగునీరు, వైద్య సేవలందేలా తగిన ఏర్పాట్లు చేశారు.

డిప్యూటీ సీఎం బూడికి అభినందనలు



బూడిని అభినందిస్తున్న చీడికాడ మండల నాయకులు

చీడికాడ: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును వైఎస్సార్‌సీపీ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించడంతో ఆయన పార్టీ మండల నాయకులు అభినందనలు తెలిపారు. బూడిని దుశ్శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఇప్పటికే రెండు మార్లు మాడుగుల ఎమ్మెల్యేగా గెలుపొందిన బూడిని మరోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధిస్తామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి అన్నారు. జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసురావు, యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, పార్టీ సీనియర్ నేత చుక్కా అప్పలనాయుడు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు టికెట్ కేటాయించడంతో ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు హర్షం వ్యక్తం చేశారు. కమిటీ డైరెక్టర్లు భీశెట్టి జగ్గప్పారావు, సయ్యపురెడ్డి నారాయణరావు, దొండా నాగమణి, నూతిగట్టు గౌరీశంకర్, బసవరామపరమేశ్వరావు, శీరా సన్నెమ్మ, కె.జె.పురం సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేశారు.

మూడోసారి బూడి విజయం తథ్యం

కె.కోటపాడు: మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడును ప్రకటించడం హర్షణీయమని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు అన్నారు. నియోజకవర్గంలో మూడో సారి గెలుపు తథ్యమన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల గోపి, పార్టీ నాయకులు గొర్రుపోటు వెంకటరావు, వేచలపు దొరబాబు, చీపురపల్లి అచ్చిబాబు, ఏటుకూరి రాజేష్, దొగ్గ ఉమాశంకర్, బోళెం కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.

భువనేశ్వరి దేవిని దర్శించుకున్న ధర్మశ్రీ



భువనేశ్వరీదేవి ఆలయంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



ఆర్సీఎం చర్చిలోని ప్రార్థనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం: చర్చిలు, దేవాలయాల్లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదివారం ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. చోడవరం శివారు గాంధీ గ్రామం ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలుత చర్చి ఫాదర్లు ఆయనకు స్వాగతం పలికారు. అదేవిధంగా అడ్డూరు శివారు భువనేశ్వరీదేవిని ధర్మశ్రీ దర్శించుకున్నారు. అక్కడ అర్చకులు, కమిటీ ప్రతినిధులు సాదరంగా స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన చేయించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ గాడి అప్పారావు, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, మాజీ సర్పంచ్ నగిరెడ్డి నారాయణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ విధానాలపై దృష్టి



బంగారుమెట్టలో రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

బుచ్చెయ్యపేట: రైతులు ఆధునిక వ్యవసాయ నూతన విధానాలను స్వాగతించి అధిక పంట దిగుబడులపై దృష్టి సారించాలని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. రాజ్‌కుమార్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో కింజరాపు ఎర్రంనాయుడు వ్యవశాయ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఆదివారం బంగారుమెట్టలో రైతులకు గ్రామీణాభివృద్ధి, నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. పూర్వ నుంచి వస్తున్న వ్యవసాయ విధానాలతోపాటు ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ విధానాలను అవవర్చుకోవాలని సూచించారు. యంత్రాలు, వాటి పనితీరు, అధిక పంట దిగుబడులపై శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కిశోర్, విద్యార్థినులు ముధురిమ, సోనీ, రత్న ప్రశాంతి, వాత్సల్య, శ్రీవిష్ణు, యమున అవగాహన కల్పించారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

రోలుగుంట: శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో సోమవారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కంటి సమస్యలున్న తమ ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకువచ్చి వైద్య సేవలు పొందాలని కోరారు.

క్షతగాత్రుడికి రూ.40 వేల సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్గనైజేషన్ ప్రతినిధులు

నర్సీపట్నం: ఇటీవల సెంట్రింగ్ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు రెండంతస్తుల బిల్డింగ్‌పై నుంచి పడి తీవ్రంగా గాయపడిన నర్సీపట్నానికి చెందిన మర్రా శ్రీహరికి దాతలు సాయం చేశారు. అతడి వెన్నుముక దెబ్బతినడంతో శస్త్రచికిత్స చేయగా, కొన్ని నెలలుగా మంచానికి పరిమితమయ్యాడు. బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేటకు చెందిన అంబేడ్కర్ యూత్ ఏర్పాటు చేసిన మనవాళ్ల కోసం..మనం ఆర్గనైజేషన్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.40 వేలు ఆదివారం అందజేశారు. ఆర్గనైజే షన్ కోశాధికారి దొండా రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవాళ్లకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఆర్గనైజేషన్ ప్రతినిధులు అలమండ మహేశ్వరరావు, నేతల ప్రసాద్, పెలివెల మాలిబాబు, సభ్యులు బోగేష్, అశోక్, సరమండ వీరబాబు, సంతోష్ చిట్టియ్య పాల్గొన్నారు.

కేంద్ర బలగాల మార్చ్ పాస్ట్



కె.కోటపాడులో మార్చ్ పాస్ట్ చేస్తున్న కేంద్ర బలగాలు

కె.కోటపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటరు తమ ఓటుహక్కు వినియోగించునే పరిస్థితులను కల్పించే చర్యలు తీసుకుంటున్నట్టు సీఐ స్వామినాయుడు, ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ఆదివారం కేంద్ర బలగాలతో మార్చ్ పాస్ట్ నిర్వహించారు. కె.కోటపాడు, చౌడువాడ, గుల్లేపల్లి, గొండుపాలెం, కింతాడ గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి కె.కోటపాడు పోలీసులు కవాతు నిర్వహించారు.

ప్రగతి పథంలో ఎ.కొత్తపల్లి

- రూ. 15.80 కోట్ల మేర సంక్షేమ లబ్ధి
- రూ. 5.50 కోట్లతో అభివృద్ధి పనులు
- ఏళ్లనాటి తాగునీటి సమస్యకు పరిష్కారం
- ఎ. కొత్తపల్లి-పెదనందిపల్లి తారురోడ్డు
- సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో మారిన రూపు రేఖలు



ఎ. కొత్తపల్లి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్



అద్దంలా ఎ. కొత్తపల్లి-పెదనందిపల్లి తారురోడ్డు

దేవరాపల్లి: గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని ఎ. కొత్తపల్లి గ్రామం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రగతి పథంలో దూసుకుపోతోంది. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో నాలుగున్నరేళ్లలో రూ. 5.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామ రూపురేఖలు మారాయి. శివారు గ్రామాలు అచ్చియ్యపాలెం, పండూరుపాలెం, చిప్పడపాలెం, సంజీవపురంలోని సీసీరోడ్లు, డ్రైనేజీలు, సామాజిక భవనాలు నిర్మించడంతో కొత్త రూపు సంతరించుకుంది. ఎ.కొత్తపల్లి పంచాయతీలో ఏళ్ల నాటి మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. జలజీవన్ మిషన్‌లో స్కీమ్‌లో రూ. 1.80 కోట్లతో ఎ. కొత్తపల్లిలో లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్, అచ్చియ్యపాలెంలో 20 వేలు లీటర్ల ట్యాంక్, చిప్పడపాలెంలో 20 వేల లీటర్ల నూతన ట్యాంక్‌ను నిర్మించారు. పండూరుపాలెంలో రూ.10 లక్షలు, సంజీవపురంలో రూ. 10 లక్షలతో పైపు లైన్లు ఏర్పాటు చేశారు. తద్వారా పంచాయతీ పరిధిలోని ప్రతీ ఇంటికి కుళాయిల ద్వారా సరఫరా చేసి తాగునీటి కష్టాలను తీర్చారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను నిర్మించి గ్రామంలో ప్రజల చెంతనే అన్ని సేవలందిస్తున్నారు. ఎ. కొత్తపల్లి నుంచి పెదనందిపల్లికి రూ. 1.50 కోట్లతో తారురోడ్డును నిర్మించారు. ఎ. కొత్తపల్లిలో సచివాలయం నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు 1.5 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డుకు రూ. 1.09 కోట్లు మంజూరు కాగా, పనులు చేపట్టాల్సి ఉంది. జగనన్న కాలనీలో 23 ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 18 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారు. రూ. 20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. ఎ. కొత్తపల్లి మీదుగా రెండు ఆర్టీసీ బస్సులు సైతం అందుబాటులోకి రావడంతో స్థానికులకు ప్రయాణ కష్టాలు తప్పాయి. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



మంచినీటి ట్యాంక్



రైతు భరోసా కేంద్రం

ఎ. కొత్తపల్లి పంచాయతీ వివరాలు

జనాభా-3600
ఓటర్లు-2,200
కుటుంబాలు-750
వార్డులు-10
శివారు గ్రామాలు- అచ్చియ్యపాలెం, పండూరుపాలెం, చిప్పడపాలెం, సంజీవపురం.

చేసిన అభివృద్ధి పనులు	రూ. నిధులు
గ్రామ సచివాలయం	39 లక్షలు
రైతు భరోసా కేంద్రం	21.80 లక్షలు
వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్	17.50 లక్షలు
డిజిటల్ లైబ్రరీ	13. లక్షలు
అంగన్‌వాడీ భవనం	10 లక్షలు
ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులు	30 లక్షలు
హైస్కూల్‌లో నాడు-నేడు పనులు	78 లక్షలు
అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు	48 లక్షలు
ఎ.కొత్తపల్లి-పెదనందిపల్లి తారురోడ్డు	1.50 కోట్లు
ఎ. కొత్తపల్లి ఔటర్ రింగ్ రోడ్డు	1.09 కోట్లు
సంక్షేమ పథకాల రూపంలో (ప్రత్యక్ష నగదు బదిలీ) --	13.03 కోట్లు
పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ)	2.80 కోట్లు

తాగునీటి కష్టాలు తీర్చారు



ప్రతీ ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్ల నాటి తాగునీటి కష్టాలు తీర్చారు. గతంలో మంచినీటి కోసం నరకయాతన అనుభవించాం. బిందెడు నీటి కోసం సుదూరంలోని బోర్లను ఆశ్రయించేవారం. ప్రస్తుతం గడప దాటకుండా ఇంటి ముంగిటి నీరు పట్టుకుంటున్నాం. అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా పథకాలతో పాటు మా అత్తకు వృద్ధాప్య ఫించన్ వస్తుంది.

– పెద్దాడ చినమ్మలు, మహిళ, ఎ. కొత్తపల్లి గ్రామం.

మౌలిక సదుపాయాలు కల్పించాం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎ. కొత్తపల్లి పంచాయతీలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. తాగునీటి, రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాం. ఇతర పంచాయతీలకు ఆదర్శంగా తీర్చిదిద్దాం. మా గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి సహకరించిన డిప్యూటీ సీఎం బూడికి గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు.

– చింతల సత్య వెంకటరమణ, సర్పంచ్, ఏ. కొత్తపల్లి



